క్లుప్తంగా

ఘనంగా ఆలయ వార్షికోత్సవం


పూజలందుకుంటున్న బిట్రమ్మ తల్లి

బొండపల్లి: మండలంలోని నెలివాడ గ్రామంలో బిట్రమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు.అమ్మవారిని ఉదయం నుంచి గ్రామస్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ప్రసాదాలు అందజేశారు.

నేత్ర వైద్యశిబిరం


శిబిరంలో కంటి పరీక్షలు చేస్తున్న ఆప్తాలమిక్

జామి: మండలంలోని బలరాంపురం గ్రామంలో భార్గవ్ హెల్ప్‌లైన్ వ్యవస్థాపకుడు కె.వి.రమణ ఆధ్వర్యంలో గురువారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. విజయనగరం వెంకటరామ కంటి ఆస్పత్రి వైద్యసిబ్బంది శిబిరంలో 86 మందికి నేత్ర పరీక్షలు చేశారు. వీరిలో 22 మందిని శస్త్రచికిత్సలకు, 26 మందికి కళ్లద్దాలు అవసరమని గుర్తించారు. భార్గవ్ హెల్ప్ లైన్ సభ్యులు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారం పని చేస్తే గరిష్ట వేతనం


ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ హరిహరరావు

బొండపల్లి: నిబంధనల ప్రకారం వేతనదారులు ఉపాధి పనులు చేస్తే ప్రభుత్వం నిర్దేశించిన రోజు వారీ గరిష్ట వేతనం రూ.300 అందుతుందని ఎంపీడీ ఓ ఎస్.హరిహరరావు అన్నారు. కొత్తపాలెం గ్రామంలోని సీతాసాగరం చెరువులో చేపడుతున్న ఉపాధి పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం 6 గంటలకు పనులను ప్రారంభించి 11 గంటలులోగా ముగించాలని వేతనదారులకు సూచించారు. ఎంపీడీఓ వెంట ఏపీఓ కృష్ణవేణి, ఫీల్డ్ అసిస్టెంట్ ఉన్నారు.

తూతూమంత్రంగా మండల సర్వసభ్య సమావేశం


సర్వసభ్య సమావేశానికి హాజరైన సభ్యులతో ఎంపీపీ తాడ్డి కృష్ణవేణి

మెరకముడిదాం: సాధారణ ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్న నేపథ్యంలో మండల సర్వసభ్య సాధారణ సమావేశం గురువారం తూతూమంత్రంగా నిర్వహించారు. ఎంపీపీ తాడ్డి కృష్ణవేణి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి సభ్యులు, మండలానికి చెందిన అన్ని శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు. కానీ ఎన్నికల నిబంధనలు ఉన్న కారణంగా ఎలాంటి వివరాలు వెల్లడించలేదు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించండి


అవగాహన కల్పిస్తున్న ఎస్సై లోకేశ్వరరావు

మెరకముడిదాం: మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలు సజావుగా సాగేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని బుధరాయవలస ఎస్సై బి.లోకేశ్వరరావు కోరారు. మండలంలోని ఇప్పలవలస గ్రామంలో గురువారం రాత్రి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున ఎవ్వరూ గొడవలకు పాల్పడకూడదన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామపెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పరామర్శ


ఎంపీపీ హైమావతిని పరామర్శిస్తున్న నాయకులు

గంట్యాడ: విశాఖపట్నంలోని ఓ ఆస్పత్రిలో మోకాళ్ల చిప్ప మార్పిడి శస్త్రచికిత్స చేసుకున్న ఎంపీపీ పీరుబండి హైమావతిని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు గురువారం పరామర్శించారు.ఎంపీపీని పరామర్శించిన వారిలో జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జాగరపు అప్పారావు, జేసీఎస్ కన్వీనర్ సీహెచ్.రామసూర్యం, మురపాక సర్పంచ్ రమేష్‌కుమార్, పెణసాం ఎంపీటీసీ లెంక మోహన్‌రావు తదితరులు ఉన్నారు.

ప్రజాసంక్షేమం, అభివృద్ధే జగన్ అజెండా


కొత్తవలస : కొత్తవలసలో ర్యాలీగా ప్రచారానికి వెళుతున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నాయుడుబాబు

- అర్హులందరికీ పారదర్శకంగా పథకాలు అందజేశాం
- గ్రామాల్లో మౌలికసదుపాయాలు మెరుగుపరిచాం
- టీడీపీ నాయకుల మాయ మాటలను నమ్మవద్దు
- వాస్తవాలను గుర్తించి ఓటెయ్యండి
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

కొత్తవలస/వేపాడ: ప్రజా సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధే అజెండాగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ ఐదేళ్లు పాలన సాగించారని, జగన్ మళ్లీ సీఎం అయితేనే సంక్షేమం,అభివృద్ధి కొనసాగుతుం దని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. కొత్తవలస మేజర్ పంచాయతీ సచివాలయం-4 పరిధిలోని కుమ్మరివీధి,మంగళవీధి, సంత మార్కెట్ ప్రాంతాల్లో గురువారం ఉదయం, వేపాడ మండలం లోని సోంపురం, అరిగిపాలెం, జగ్గయ్యపేట, ఆకులసీతంపేట, ఆతవ గ్రామాల్లో రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా ప్రాంతాల ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టి, గుమ్మడికాయలతో దిష్టి తీశారు. ఈసందర్భంగా నిర్వహించిన ప్రచారసభల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ కులం, మతం, పార్టీలు చూడకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేశామని చెప్పా రు. 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో సీఎం జగన్ 99 శాతం అమలు చేశారని తెలిపారు. మీ ఇంట్లో మంచి జరిగితేనే మాకు ఓటేయండని ధైర్యంగా అడిగిన ఏకైక నాయకుడు జగన్‌మోహన్ రెడ్డి అని అన్నారు. పలు గ్రామాలకు కొత్తగా తారురోడ్లను నిర్మించామని, అధ్వానంగా తయారైన కొన్ని గ్రామాల రోడ్లను పునరుద్ధరించామని చెప్పారు.గ్రామాల్లో సీసీరోడ్లు, కాలువల నిర్మాణం, సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ వెల్‌నెస్ సెంటర్ల భవనాలు, సామాజిక భవనాలు నిర్మించామని చెప్పారు. నాడు-నేడులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను, ఆస్పత్రులను అభివృద్ధి చేసి, మౌలిక సదుపాయాలు మెరుగుపరిచామని వివరించారు. 2014


వేపాడ: సోంపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి

ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు 600 పైచిలుకు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చారని, వాటిలో ఏ ఒక్క హామీని కూడా శత శాతం అమలు చేయలేదని, రుణమాఫీ పేరుతో రైతులను, డ్వాక్రా సంఘాల మహిళలను మోసం చేశారని గుర్తు చేశారు. ఎన్నికల సమయం కావడంతో టీడీపీ నాయకులు గ్రామాల్లోకి వచ్చి మాయ మాటలు చెబుతూ బూటకపు హామీలు ఇస్తారని, వారిని నమ్మవద్దని ప్రజలకు సూచించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు నిర్విరామంగా కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావాలన్నారు. మే13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఎస్.కోట ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, విశాఖపట్నం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొత్స ఝాన్సీలక్ష్మిని ఆశీర్వదించాలని ప్రజలను అభ్యర్థించారు. కొత్తవలసలో నిర్వహించిన ప్రచారంలో రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, ఎంపీపీ నీలంశెట్టి గోపమ్మ, జెడ్పీటీసీ నెక్కల శ్రీదేవి, పీఏసీఎస్ అధ్య


వేపాడ: అరిగిపాలెం సభలో జై జగన్ అని నినాదాలు చేస్తున్న గ్రామస్తులు

క్షుడు గొరపల్లి శివ, పార్టీ మండల అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, నాయకులు కారుమూరి కృష్ణ, పూసర్ల రఘు, ఏడుకొండలు, రామన్నపాత్రుడు, మేలాస్త్రి అప్పారావు,గొరపల్లి రవికుమార్ పాల్గొన్నారు. వేపాడ మండలంలో నిర్వహించిన ప్రచారంలో డీసీసీబీ చైర్మన్ చినరామునాయుడు,ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, పార్టీ మండల అధ్యక్షుడు జగ్గుబాబు, జెడ్పీటీసీ ఎస్.అప్పారావు, ఏఎంసీ చైర్‌పర్సన్ మూకల కస్తూరీ, ఎస్.కోట నాయకులు పోట్నూరు వరలక్ష్మి, మండల జేసీఎస్ కన్వీనర్ బోజంకి శ్రీను, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గంగునాయుడు, నాయకులు దొగ్గ శ్రీనివాసరావు, మహేష్,బుద్దా అప్పలనాయుడు, సోంపురం సర్పంచ్ ఎం,గంగరాజు, ఎంపీటీసీ ఏ.సత్యనారాయణ, పార్టీ మండల యూత్ విభాగం అధ్యక్షుడు ఉగ్గిన శ్రీనివాసరావు, అరిగిపాలెం ఎంపీటీసీ టి.వి.రమణ, దుల్ల నాయుడుబాబు, జగ్గయ్యపేట, ఆకులసీతంపేట ,ఆతవ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం


బలరాంపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య

జామి: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ ఐదేళ్ల పాలనలో విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇచ్చారని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు.మండలంలోని బలరాంపురం,ఎం.కె.వలస, అన్నంరాజుపేట గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజ లు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా సభల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలకు మనం ఇవ్వగలిగే గొప్ప ఆస్తి చదువే అని సీఎం జగ న్ పదే పదే చెబుతుంటారని అన్నారు. పేదరికం కారణంగా ఏ ఒక్కరూ చదువుకు దూరం కాకూడదని జగనన్న అమ్మ ఒడి, విద్యాకానుక, గోరుముద్ద, వసతి దీవెన, విద్యాదీవెన తదితర పథకాలు అమలు చేశారని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం విద్యను ప్రవేశపెట్టారని, నాడు-నేడు లో భాగంగా సర్కారు బడులను కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్దారని తెలిపారు. ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల ద్వారా ప్రజలకు ఇళ్ల వద్దే మెరుగైన వైద్యసేవలు అందించామని, గ్రామాల్లో హెల్త్ వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేశామని చెప్పారు. ఆరోగ్య శ్రీ ద్వారా వైద్యం చేయించుకునేందుకు గతంలో రూ.5లక్షలు ఉన్న వ్యయపరిమితిని రూ.25 లక్షలకు సీఎం జగన్ పెంచారన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయు డు విద్యారంగాన్ని తన మనుషుల కోసం పూర్తిస్థాయిలో వ్యాపారంగా మార్చేశారని ఆరోపించారు. ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్లక్ష్యం చేసి, ప్రైవేట్


ఎం.కె.వలసలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

విద్యకు అత్యంత ప్రాధన్యత ఇచ్చారని గుర్తు చేశారు. ఇంగ్లిష్ మీడియం చదువులు పేద పిల్లలకు అందకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వ బడుల్లో ఇంగ్లిష్ మీడియం విద్య అమలుకు వ్యతిరేకంగాఅనేక కుట్రలు పన్నారని, కోర్టులకు కూడా వెళ్లారని అన్నారు. పేద పిల్లల భవిష్యత్ కోసం, అన్ని వర్గాల సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా కొనసాగాల్సిన అవసరం ఉందని అన్నారు. టీడీపీ నాయకుల మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గజపతినగరం ఎమ్మెల్యేగా తనని, విజయనగరం ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఎమ్మెల్యే తనయుడు బొత్స గురునాయుడు, పార్టీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్,ఎంపీపీ సబ్బవరపు అరుణ, జెడ్పీటీసీ గొర్లె సరయు, డీసీసీబీ డైరెక్టర్ పాండ్రంకి సంజీవి, రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ చలుమూరి సత్యారావు, ఎం.కె.వలస, అన్నంరాజుపేట సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి


లక్కవరపుకోట: రేగలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, తదితరులు

లక్కవరపుకోట: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు కోరారు. మండలంలోని రేగ గ్రామంలో గురువారం రాత్రి ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ హయాంలో లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని, ఎమ్మెల్యేగా కడుబండి శ్రీనివాసరావుకు మద్దతివ్వాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రావాడ నీలకంఠం, ఎంపీటీసీ సభ్యుడు బొడ్డు గణపతి, పార్టీ యూత్ అధ్యక్షుడు తూర్పాటి అప్పలరాజు, పార్టీ నాయకులు డి.సాయిలక్ష్మి పాల్గొన్నారు.


దత్తిరాజేరు : గడబవలసలో ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుమారుడు బొత్స గురునాయుడు

ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి..

దత్తిరాజేరు: ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను, ఎమ్మెల్యేగా బొత్స అప్పలనరసయ్యను గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి అప్పలనరసయ్య కుమారుడు గురునాయుడు కోరారు. గడబవలస, ఇంగిలాపల్లిలో ఉపాధి పనులు జరుగుతున్న ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. అందిన సంక్షేమం, చేసిన అభివృద్ధి చూసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. వైస్ ఎంపీపీ బమ్మిడి అప్పలనాయుడు, నాయకులు లెంక సత్తిబాబు, మజ్జి శ్రీను, గర్భాపు శ్రీను పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చీపురుపల్లి: చీపురుపల్లి, గరివిడి మండలాల్లోని పలు గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏపీఈపీడీసీఎల్ ఈఈ పూడి శ్రీహరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 33 కేవీ విద్యుత్ లైన్ గరివిడి - రణస్థలం ఫీడర్ పరిధిలో చెట్ల తొలగింపు, మరమ్మతుల నేపథ్యంలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు వరకు సరఫరా ఉండదన్నారు. చీపురుపల్లి మండలంలోని పుర్రేయవలస, గత్సలవలస, పీకే పాలవలస విద్యుత్ ఉపకేంద్రాల పరిధిలో గల రామలింగాపురం, అలజంగి, మెట్టపల్లి, కర్లాం, కరకాం, పీకే.పాలవలస, నిమ్మలవలస, పెదనడిపల్లి, గొల్లలములగాం గ్రామాలకు.. గరివిడి మండలంలోని కోనూరు విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో గల కోనూరు, అర్తమూరు, దుమ్మెద, తోండ్రంగి, శివరాం పంచాయతీలకు సరఫరా నిలిపివేస్తామన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

45 మంది వలంటీర్ల రాజీనామా


సచివాలయ కార్యదర్శికి రాజీనామా పత్రాలు అందజేస్తున్న వసంత గ్రామ వలంటీర్లు

గంట్యాడ: మండలంలోని బోనంగి, వసంత, మురపాక గ్రామాలకు చెందిన 45మంది వలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను సచివాలయాల కార్యదర్శులకు అందజేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీఓకు అందజేయాలని కార్యదర్శులను కోరారు.

చలివేంద్రం ప్రారంభం


ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేస్తున్న సీఐ ఎన్.వి.ప్రభాకరరావు

గజపతినగరం: స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో స్ఫూర్తి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని సర్కిల్ ఇన్‌స్పెక్టర్(సీఐ) ఎన్.వి.ప్రభాకరరావు గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ వివిధ పనులపై గజపతినగరం వచ్చే ప్రజలు ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు స్ఫూర్తి వాకర్స్ క్లబ్ సభ్యులు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.స్ఫూర్తి వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు బొంతల కోటి శంకరరావు మాట్లాడుతూ ఎండల తీవ్రత తగ్గేవరకు చలివేంద్రాన్ని కొనసాగిస్తామని చెప్పారు ఎస్ఐ యు.మహేష్, వాకర్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు ఎం.సుధాకర్, ప్రధాన కార్యదర్శి శేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రేగ గోవింద(సురేష్),పి.వీర్రాజు, సభ్యులు బి.దామోదరరావు, మాదవరావు, శివాజీ, సాయిసురేష్ బి.సూర్యారావు పాల్గొన్నారు.

తప్పుడు ప్రకటనలు మానుకోవాలి..

నెల్లిమర్ల రూరల్: వైఎస్సార్‌సీపీ హయాంలో జరిగిన అభివృద్ధిపై జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని, ఇది సరికాదని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర స్పోక్స్ పర్సన్ రేగాన శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, జనసేన అభ్యర్థికి మద్దతుగా ఇటీవల నిర్వహించిన సభలో పవన్‌కల్యాణ్ తప్పుడు ఆరోపణలు చేశారన్నారు.

ఆర్‌టీఐ యాక్ట్‌పై స్పందించకపోతే చర్యలు


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ పావని

- ఎంపీడీఓ పావని

మెరకముడిదాం: మండలానికి సంబంధించి ఎవరైనా ఆర్‌టీఐ యాక్ట్ కింద సమాచారం కావాలని దరఖాస్తు చేసుకుంటే పంచాయతీ కార్యదర్శులు స్పందించాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని ఎంపీడీఓ ఎం. పావని అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండలానికి చెందిన పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి నెలా పింఛన్ల పంపిణీ పూర్తయిన వెంటనే మిగిలిని డబ్బులను తిరిగి ప్రభుత్వానికి చెల్లించాలన్నారు. అలాగే గ్రామాల్లో ఎన్నికల నిబంధనలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఓ శ్రావణితేజ, ఇన్‌చార్జ్ ఏపీఓ నరేంద్రకుమార్, పలువురు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జగనన్నకు మద్దతు పలకండి

- వైఎస్సార్‌సీపీ నాయకులు

చీపురుపల్లి: సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి పరిపాలన సాగించిన సీఎం జగన్ మోహన్‌రెడ్డికి మద్దతు పలకాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధిలోని కొత్త కుమ్మరికాలనీ, జి.అగ్రహారం పరిధిలోని చెరువుల్లో ఉపాధి పనులు నిర్వహిస్తున్న వేతనదారులను గురువారం కలిశారు. ఈ సందర్భంగా ఎన్నికల కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా బొత్స సత్యనారాయణను, ఎంపీగా బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలన కోరారు.


జి.అగ్రహారం పరిధిలోని అప్పయ్యబంద వద్ద వేతనదారులకు ఫ్యాన్ గుర్తు చూపిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మీసాల వరహాలనాయుడు, కొసిరెడ్డి రమణ, రొతు పైడిరాజు, మజ్జి శంకర్, రాజారావు, రాము, తదితరులు పాల్గొన్నారు.

మేలు చేసిన ప్రభుత్వానికి మరో అవకాశం ఇవ్వండి..

- జెడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు

చీపురుపల్లి రూరల్ (గరివిడి): ప్రతి కుటుంబానికీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి మేలు చేశారని.. ఇటువంటి ప్రభుత్వానికి మరోసారి మద్దతివ్వాలని జెడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు కోరారు. గరివిడి పట్టణంలోని కొండపాలెం మేజర్ పంచాయతీలో ఏపీఎస్ఐడీసీ డైరెక్టర్ బమ్మిడి అప్పలస్వామి, మేజర్ పంచాయతీ వైస్ సర్పంచ్ బమ్మిడి కార్తీక్, వైఎస్సార్‌సీపీ నాయకులు వాకాడ గోపి, పి.కుమార్, బొంపల్లి రవితో కలిసి గురువారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి ఐదేళ్ల కాలంలో చేసిన అభివృద్ధిని, అందించిన సంక్షేమాన్ని వివరించారు. ప్రజలు ఆర్థికంగా బాగుపడాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి జగనన్న అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను అందించారన్నారు. ప్రతిఒక్కరు కూడా ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి బొత్స సత్యనారాయణను ఎమ్మెల్యేగా, బెల్లాన చంద్రశేఖర్‌ను ఎంపీగా గెలిపించి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలన్నారు.


కొండపాలెం మేజర్ పంచాయతీలో ఎన్నికల ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు, తదితరులు

వేసవి శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలి

- ఎంఈఓ బూసినాయుడు

చీపురుపల్లి: బాలభవన్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ తరగతులను వేసవి సెలవుల్లో విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ ఎం.బూసినాయుడు కోరారు. పట్టణంలోని బాలభవన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వేసవి సెలవుల్లో చిన్నారులు టీవీలు, మొబైల్ ఫోన్లతో కాలం గడపడం ద్వారా ఎన్నో ఇబ్బందులుంటాయని చెప్పారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులను చిన్నారులు ఉపయోగించుకోవాలని సూచించారు. శాస్త్రీయ నృత్యం, చిత్రలేఖనం, కీ బోర్డు, సంగీతం, అల్లికలు, తదితర విభాగాల్లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజూ ఉదయం 8 గంటల నుంచి 11 వరకు శిక్షణ ఉంటుందన్నారు. కార్యక్రమంలో బాలభవన్ డైరెక్టర్ డాక్టర్ సుంకరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.


బాలభవన్‌లో వేసవి శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంఈఓ బూసినాయుడు

దోమలను అరికడదాం.. మలేరియాను తరిమేద్దాం


శృంగవరపుకోట: ఎస్.కోటలో ర్యాలీ నిర్వహిస్తున్న కొట్టాం పీహెచ్‌సీ వైద్యాధికారులు, సిబ్బంది


వేపాడ: బొడ్డాంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆ గ్రామ పీహెచ్‌సీ వైద్యులు, ఆరోగ్య సిబ్బంది

పరిసరాల పరిశుభ్రత పాటించి దోమల వ్యాప్తిని అరికట్టడం ద్వారా మలేరియా వ్యాధిని నియంత్రించవచ్చని పలువురు వైద్యాధికారులు అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల(పీహెచ్‌సీ) వైద్యాధికారులు, సిబ్బంది గురువారం అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ ప్రాణాంతక మలేరియా వ్యాధిపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నివాస పరిసరాల మధ్య మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, దోమకాటుకు గురికాకుండా ఉండేందుకు దోమ తెరలను వాడాలని ప్రజలకు సూచించారు. వారానికోసారి డ్రైడే పాటించాలని చెప్పారు.

– బొండపల్లి/వేపాడ/శృంగవరపుకోట/కొత్తవలస/మెరకముడిదాం


మెరకముడిదాం: మెరకముడిదాంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యారోగ్యశాఖ సిబ్బంది


బొండపల్లి: గొట్లాంలో అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది


కొత్తవలస: వియ్యంపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న పీహెచ్‌సీ సిబ్బంది

సీఎం జగన్‌తోనే మహిళా సాధికారత


గోపాలపల్లిలో ప్రచారం చేస్తున్న మహిళా నేతలు

శృంగవరపుకోట: రాష్ట్రంలో మహిళా సాధికారత, మహిళల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సీఎం జగనన్న కోసం మహిళలంతా కలిసి నడవాల్సిన సమయం వచ్చిందని జీసీసీ చైర్‌పర్సన్ డాక్టర్ శోభా స్వాతిరాణి, జెడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మి అన్నారు. మహిళా ప్రజాప్రతినిధులు, నేతలు మండలంలోని గోపాలపల్లి గ్రామం లో గురువారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో గడప గడపకూ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. స్వాతిరాణి మాట్లాడుతూ మహిళల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి కోసం సీఎం జగన్ అనేక పథకాలు అమలు చేశారని, పార్టీలకతీతంగా పథకాలు అందజేశారని చెప్పారు. నా వల్ల మీ కుటుంబానికి మంచి జరిగితేనే ఓటు వేయండి అంటూ ధైర్యంగా అడిగే దమ్మున్న నాయకుడు జగనన్నకు దన్నుగా నిలవాలన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎస్.కోట ఎమ్మెల్యేగా కడుబండి శ్రీనివాసరావును, విశాఖపట్నం ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని కోరారు. కృష్ణాపురం సర్పంచ్ ఎం.యామినీదేవి, మహిళా నేతలు డి.పార్వతి తదితరులు పాల్గొన్నారు.